క్లుప్తంగా

బీటీ రోడ్డును పూర్తి చేయాలి

కొల్లాపూర్ రూరల్: ఎల్లూరు నుంచి నార్లాపూర్ వరకు వేస్తున్న బీటీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నాయకులతో కలిసి బీటీ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు, స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఉన్నారు.

ఘనంగా క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం

అచ్చంపేట రూరల్: మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఐనోల్‌లో సోమవారం క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వజ్రమ్మ టీచర్ సహకారంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా బాధ్యుడు గోపాల్‌నాయక్, హెచ్ఎం బాలస్వామి, నాగరాజు, శంకరయ్య, రాములు, నాగేశ్వ, గ్రామస్తులు సువర్ణ, శ్రీనివాసులు, సాయిబాబు, తిరుపతయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

ఎమ్మార్సీ ఉద్యోగుల నిరసన

తెలకపల్లి: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్సీ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు నిరసన దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా మూడోరోజు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, ఎల్లగౌడ్, శ్యాంసుందర్, రేణయ్య, కాశీనాథ్, బాల్‌నర్సింహ, బాలచంద్రయ్య, శ్రీను, బాలమణి పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

లింగాల: మండలంలోని రాంపూర్, వల్లభాపూర్, మానాజీపేట, బాకారం పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

లింగాల: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంఈఓ బషీర్ అహ్మద్‌కు సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె నోటీస్ అందజేశారు. సమస్యలు పరిష్కరించేవరకు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శారద, పీజీ సీఆర్టీలు, సీఆర్టీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో సత్తా చాటిన మిలీనియం విద్యార్థులు

కల్వకుర్తిరూరల్: జాతీయ స్థాయి కరాటే పోటీలలో కల్వకుర్తి మిలీనియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బంగారు పథకాలు సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో దక్కన్ అకాడమీ నిర్వహించిన పోటీలలో విద్యార్థులు సత్తా చాటారు. బంగారు పథకం సాధించిన శివగణేష్, హరిచరణ్‌లను సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుదర్, డైరెక్టర్ కర్ణాకర్‌లు అభినందించారు.

తాడూరు: మంచిర్యాల జిల్లా లచ్చపేట్ మండలంలో నిర్వహించిన నాల్గో రాష్ట్రస్థాయి కుంఫూ కరాటే చాంపియన్‌షిప్‌లో మండలంలోని యాదిరెడ్డిపల్లి విద్యార్థి చంద్రశేఖర్ బంగారు పథకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో కరాటే మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి, రాజమౌళి తదితరులు విద్యార్థి చంద్రశేఖర్‌ను అభినందించారు.

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపర్చారన్నారు. ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో విద్యార్థులకు సోమవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కోడేరు, బల్మూరు, లింగాల, పెద్దకొత్తపల్లిలో జెడ్పీహెచ్ఎస్‌లో టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థులు హాజరయ్యారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



చారకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ: ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో డీఎంహెచ్ఓ స్వరాజలక్ష్మితో కలిసి ఆయన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వైద్యశాఖలో మునుపెన్నడు లేనివిధంగా ప్రజాఆరోగ్యానికి అధిక నిధులు, నియామకాలను చేపట్టిందన్నారు. అదేవిధంగా చారకొండ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. మండల కేంద్రంతో పాటు, తుర్కలపల్లి గ్రామాలకు 66 కాటమయ్య రక్షణ కవచం కిట్లను గీతా కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, మండల వైద్య అధికారి మంజు భార్గవి, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరామ్, ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, సాంబయ్య గౌడ్, యూత్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, నాయకులు మహేందర్, జైపాల్, శ్రీపతి రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆశావర్కర్లు వినతి..

మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న ఆశా వర్కర్లు ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. గతంలో పనిచేసిన లెప్రసి, పల్స్ పోలియో, తదితర కార్యక్రమాలకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఆశావర్కర్లకు కనిస వేతనం అమలు చేయాలని కోరారు. విద్యారాణి, సత్యవతి, సుమలత, వలీయా, సనా, రజిత, రాణి, నీలవేణి, రాములమ్మ తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సన్మానం..

ఇటీవల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎరుకలి గణేష్ గౌడ్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సన్మానించి అభినందించారు. అదేవిధంగా మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నాయిని జైపాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నా సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు.

కేంద్ర సహాయ మంత్రిని కలిసిన శివకుమార్



కల్వకుర్తిరూరల్: ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌కుమార్‌ను స్వామి వివేకానంద యువబృందం అధ్యక్షుడు శివకుమార్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రాంతంలో నిర్వహించిన సామాజిక సేవ కార్యక్రమాలను మంత్రికి వివరించారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మౌలి కిశోర్, తదితరులు ఉన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో కంటి వైద్య శిబిరం

బిజినేపల్లి: మండలంలోని వెల్గొండ జెడ్పీహెచ్ఎస్‌లో కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన నాగోలు మురళీరెడ్డి, బిందురెడ్డిల సహకారంతో శంకర్ నేత్రాలయ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కథలప్పలు శిబిరాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు శిబిరం కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన తిక్కల నాగరాజు గ్రూప్–4 ఫలితాల్లో కమిషనర్ ఇన్ సివిల్ సప్‌లైలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, శానమోని వెంకటేష్ ఇటీవల డీఎస్సీలో ఎస్జీటీ టీచర్ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి కాలనీవాసులు వారిని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో బాల్‌రాం, తిర్పతయ్యగౌడ్, జంగయ్య, తిర్పతయ్య, శ్రీను, రాంబాబు, చిన్నజంగయ్య, ఎల్లయ్యయాదవ్, భాస్కర్, శేఖర్‌గౌడ్, నాగార్జున, అంజి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

వెల్దండ: ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో హెచ్ఎంలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎంలు రవీందర్, శ్రీనివాసులు, జంగయ్య, తదితరులు ఉన్నారు.

ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి మౌలిక వసతులు కల్పించాలని బీసీ సంఘం నాయకుడు కాళ్ల నిరంజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆస్పత్రిని ఆయన సందర్శించి మాట్లాడారు. ఆస్పత్రిలో సరిపడ స్ట్రెచర్, వీల్ చైర్లు లేవని ఆరోపించారు. ప్రతి వార్డులో ఇద్దరు బాయ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దళిత సంఘం నాయకులు మంతటి గోపి, చారి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం కరపత్రాలను పాలమూరు అధ్యయన వేదిక ఎం రాఘవాచారి, అబ్దుల్లాఖాన్, జెట్టి ధర్మరాజు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న కవి సమ్మేళనం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిరంజన్, ఆర్ శ్రీను, వంకేశ్వరం నిరంజన్, కందికొండ మోహన్, దినాకర్, కవులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



రాయవరంలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

లింగాల: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధ్యమని మండల వ్యవసాయాధికారి అనిల్, ఏఈఓ భరత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాయవరం శివారులో సాగు చేసిన వేరుశనగ పంటను ఏఓ, ఏఈఓ పరిశీలించారు. ప్రస్తుతం పంటకు లద్దె పురుగు సోకి నష్టం కలిగిస్తుందని దీని నివారణకు ఎకరాకు స్పైనో సాడ్ 60 మిల్లీ లీటర్లను నీటిలో కలిపి సాయంత్రం నాలుగు గంటల తర్వాత పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. మచ్చ తెగులు నివారణకు టేబుకెనజోల్ మందును 250 మిల్లీ లీర్లను తీసుకొని 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేసుకోవాలని కోరారు.

మేట్లకు కనీసం వేతనం ఇవ్వాలి

తెలకపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్లకు కనీస వేతనం ఇవ్వాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేట్లతో వెట్టి చాకిరి చేయించుకోవడం సరికాదన్నారు. పని ప్రదేశాలలో ఎలాంటి తప్పిదాలు జరిగిన మేట్లనే బాధ్యులు చేస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాన్ని ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొచ్చి మేట్ల ద్వార పనిచేయించడమే కాకుండా వారిచే ఆన్‌లైన్ టాడా చార్జీలు కూడ వారితో వసూలు చేస్తున్నారని వాపోయారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని లేని పక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేట్ల సంఘం మండల అధ్యక్షుడు చెన్నరాయుడు, ఉపాధ్యక్షుడు బాలస్వామి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ మేట్లు

మహాసభలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కందికొండ గీత

నాగర్‌కర్నూల్‌రూరల్: అచ్చంపేటలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే జిల్లా సీపీఎం మూడో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్య అతిథిగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకటన్న, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సురేష్, శేఖర్, తిరుపతయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్లు విడుదల..

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురంలో మూడో మహాసభలకు సంబంధించిన పోస్టర్లును విడుదల చేశారు. నాయకులు బత్తిని రాజు, నరసింహ్మా, వెంకటస్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో సీపీఎం పార్టీ జిల్లా మూడో మహాసభల పోస్టర్లను సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు తారాసింగ్, సలీం, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శుల వినతి

పెంట్లవెల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దేవేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. నిత్యం తీవ్రమైన పనిభారంతో ఆర్థికంగా, మానసికంగా కుండిపోతున్నామని వివరించారు. దామోదర్, అశ్విని, శ్రావణ్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కథలప్పకు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. "సురేష్, నరేందర్‌రెడ్డి, సురేష్, భూపతి, రవి, సుజాత, మల్లేష్, మహేష్, శ్రీదేవి, అనంత్, పద్మ, వసంత తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న పెంట్లవెల్లి మండల పంచాయతీ కార్యదర్శులు

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

నాగర్‌కర్నూల్: జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ మీటింగ్ హాల్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమావేశానికి మధుగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా యూనియన్ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పని చేస్తుందన్నారు. డబుల్‌బెడ్రూం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు అందరికీ అందే విధంగా యూనియన్ పాటుపడుతోందని వివరించారు. అనంతరం పలు యూనియన్ ల నుంచి 93 మంది టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలి సుదర్శన్ రెడ్డి, రాములు నాయక్, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, శ్యామ్, సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్‌కుమార్, కంది కొండ మోహన్, పుట్టపాగ వెంకటస్వామి, జిల్లా నాయకులు కొండకింది మాధవరెడ్డి, పట్టాభి, రాజేందర్, వెంకటస్వామి, కంది కొండ రమేష్, హకీమ్ కిషోర్, పంగిడి చెరువు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

నియోజవర్గ కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సందు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సాయిలు సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎండీ దర్వేష్, హౌసింగ్ ఇన్‌చార్జ్‌గా సీనియర్ జర్నలిస్టు దినకర్, కోశాధికారిగా అల్లం పల్లి రమేష్, ఉపాధ్యక్షుడిగా దిలీప్, శ్రీరాములు, రాంప్రకాష్, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి.నజీర్ అహ్మద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కరపత్రాలు విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

కొల్లాపూర్: ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడాపోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు, ఎంపీడీఓ మనోహర్, ఎంఈఓ ఇమ్మానుయేల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్ రహీం పాషా తదితరులు ఉన్నారు.

ముగిసిన పోటీలు

లింగాల: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పద్మన్నపల్లిలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు సోమవారం ముగిశాయి.

సీఎం కప్ కరపత్రం ఆవిష్కరణ..

నాగర్‌కర్నూల్‌రూరల్: కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ సీతారామారావు కలెక్టరేట్ వద్ద విడుదల చేశారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, స్విమ్మింగ్, చెస్, రెజ్లింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తునట్లు ఆయన పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి అరుణారెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి జీవీ రమేష్, డిప్యూటీ సీఈఓ గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు ఉన్నారు.

ప్రతిఘటన మాసపత్రిక ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్‌రూరల్: సామాజిక విప్లవ ప్రతిఘటన మాస పత్రికను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ రఘునందన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పుల్జాల పరశురాములు, అంతటి కాశన్న, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఐటీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, డైరెక్టర్ సీఎం రెడ్డి సన్మానించారు. మారుమూల ప్రాంతంలోని విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, మన్సూర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



మన్ననూర్: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ మాలధారులకు ఉమామహేశ్వర పాలక మండలి సభ్యురాలు సంబు శోభ వెంకటరమణ సోమవారం భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఉమామహేశ్వర కాలనీలోని ఆంజనేయ స్వామి మండపంలో స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పంబలి బుచ్చయ్య, ఎంఏ రహీం, సత్యనారాయణ, పద్మజా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

కల్వకుర్తిరూరల్: మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అన్నారు. సోమవారం పట్టణంలోని 13 వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, ప్రదీప్, శివసాగర్, రుక్కయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్దాం



వెల్దండ: సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మట్ట భరత్‌గౌడును ఎమ్మెల్యే హైదరాబాదులో ఆయన నివాసంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సతీష్, ఆనంద్, దినేష్, అజార్, మహేష్, దస్తగిరి, శివ, సాయి, తదితరులు ఉన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జరిమానా

పెంట్లవెల్లి: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు. పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా జటప్రోల్ గ్రామానికి చెందిన మురళీ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. సోమవారం నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రూ. 2000 జరిమానాతో పాటు, కమ్యూనిటీ సర్వీసెస్ కింద ఒకరోజు పనిచేయాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

మాజీ సర్పంచ్‌లు ముందస్తు అరెస్ట్

తాడూరు: హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆటంకం కలిగిస్తారనే ఉద్దేశ్యంతో ముందస్తుగా మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం స్టేషన్‌కు తరలించారు. గత ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో చలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడంతో వారిని అదుపులోకి తీసుకునట్లు పోలీసులు తెలిపారు.

మార్కెట్ యార్డు తనిఖీ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌లో ఉన్న రైతులతో, అనంతరం కార్యాలయానికి వెళ్లి సిబ్బందితో మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన ఏడాదిలోపే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. మార్కెటింగ్ అధికారులు రైతులకు అండగా ఉండాలని, మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా తూకం వేయాలని సూచించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు ముత్యాల్‌రెడ్డి, శివప్రసాద్ తదితరులున్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కొల్లాపూర్‌లో నోట్‌పుస్తకాలు అందజేస్తున్న రంగినేని జగదీశ్వరుడు



తిమ్మాజిపేటలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. చారకొండ మండల కేంద్రంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ వేడుకలకు హజరై కేక్ కట్ చేశారు. కొల్లాపూర్‌లో శ్రీవాణి విద్యానిలయంలో టీపీసీసీ సభ్యులు రంగినేని జగదీశ్వరుడు కేక్‌కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు, నోట్‌పుస్తకాలు పంచి పెట్టారు. వృద్ధులకు దుస్తులు అందజేశారు. కల్వకుర్తి, తెలకపల్లి, తిమ్మాజిపేట, వెల్దండ, ఉప్పునుంతల, మన్ననూర్, లింగాల, దోమలపెంటలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పెంట్లవెల్లిలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్‌కు ర్యాలీ నిర్వహించారు. మన్ననూర్‌లో బాణాసంచా కాల్చారు.

హామీలు అమలు చేసి సంబరాలు చేసుకోండి

అచ్చంపేట: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడు కోరారు. సోమవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోనియాగాంధీ రూపంలోకి మార్చి విగ్రహ ఆవిష్కరణ చేసి సీఎం చరిత్ర హీనుడిగా మిగిలిపోయారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమినోద్దీన్, శంకర్‌మాదిగ, కౌన్సిలర్ రమేష్‌రావు, రాజు ప్రవీణ్‌గౌడ్, వంశీనాయక్ తదితరులు ఉన్నారు.